మత్స్యావతారంలో లక్ష్మీనరసింహుడి దర్శనం

మహిమాన్విత యాదగిరి కొండపై పంచనారసింహుడిగా కొలువైన దేవదేవుడి మత్స్యావతార అలంకార వైభవం భక్తజనులను అలరించింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహుడి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు బుధవారం నిత్య పూజ కైంకర్యాల అనంతరం స్వామివారికి మూలమంత్ర, మూర్తిమంత్ర హోమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. - యాదగిరిగుట్ట, మార్చి 13

తహసీల్దార్‌కు 12 కోట్ల అక్రమాస్తులు

జమ్మికుంట ఎమ్మార్వో రజిని ఇంటిపై ఏసీబీ రైడ్స్

- బంధువుల ఇండ్లలోనూ ఏకకాలంలో సోదాలు
- అరెస్ట్, రిమాండ్‌కు తరలింపు: ఏసీబీ డీఎస్పీ

దాడుల్లో పట్టుబడిన లక్షన్నర నగదు, బంగారు ఆభరణాలు

సుబేదారి/ధర్మసాగర్, జమ్మికుంట, మార్చి 13: ఆదాయానికి మించి అక్రమాస్తులు కూడబెట్టారన్న ఆరోపణలతో కరీంనగర్ జిల్లా జమ్మికుంట తహసీల్దార్ రజిని ఇంటిపై ఏసీబీ అధికారులు పంజా విసిరారు. హనుమకొండలోని కేఎల్ఎన్ రెడ్డి కాలనీలో ఉన్న ఆమె నివాసంలో బుధవారం తెల్లవారుజాము నుంచి సోదాలు నిర్వహించారు. మరో ఐదు చోట్ల ఆమె సమీప బంధువుల ఇండ్ల లోనూ ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. గతంలో రజిని పనిచేసిన ధర్మసాగర్‌లోనూ తనిఖీలు చేశారు. తనిఖీల్లో ఇంటి స్థలాలు, వ్యవసాయ భూముల డాక్యుమెంట్లు, బంగారు ఆభరణాలు, కొంత నగదు స్వాధీనం చేసుకున్నారు. రూ.25 లక్షల బ్యాంకు బ్యాలెన్స్ గుర్తించి, బ్యాంకు అధికారులకు సమాచారమిచ్చి సీజ్ చేయించారు. రజనీ అక్రమ ఆస్తుల వివరాలను కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి మీడియాకు తెలిపారు. ప్రభుత్వ విలువ రూ.3.12 కోట్లు కాగా, బహిరంగ మార్కెట్‌లో రూ.12 కోట్లుగా ప్రాథమిక విచారణలో తేలిందని వెల్లడించారు. ఇంకా దర్యాప్తు కొనసాగుతున్నదని తెలిపారు. ఇప్పటివరకు రూ.12 కోట్ల అక్రమ ఆస్తుల్లో రెండు అంతస్థుల భవనం, 21 ప్లాట్లు, ఏడు ఎకరాల వ్యవసాయ భూమి, 25 లక్షల బ్యాంకు బ్యాలెన్స్, కిలోన్నర బంగారు అభరణాలు, రెండు కార్లు, మూడు బైక్‌లు, లక్షన్నర నగదు ఉన్నాయని పేర్కొన్నారు. సోదాల అనంతరం రజినిని అరెస్ట్ చేసి, కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు ఆదేశాలతో ఆమెను రిమాండ్‌కు తరలించారు.

అనేక ఆరోపణలు

రజిని ఉమ్మడి వరంగల్ జిల్లాలోని శాయంపేట, హసన్‌పర్తి, ధర్మసాగర్, తదితర రెవెన్యూ మండలాల్లో పనిచేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆగస్టులో బదిలీపై జమ్మికుంట తహసీల్దార్‌గా వచ్చారు. గతంలో పనిచేసిన పలు మండలాల్లో అవకతవకలు, ధర్మసాగర్ మండలంలో ఓ భూవివాదం, జమ్మికుంటలో కొన్ని వివాదస్పద నిర్ణయాలు.. తదితర అంశాలపై ఏసీబీకి ఫిర్యాదులు వెళ్లినట్టు తెలిసింది.

ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావుకు రిమాండ్

ఆయనపై పంజాగుట్ట ఠాణాలో మరో కేసు

ఖైరతాబాద్, మార్చి 13: ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ) మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావుకు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. దాంతో ఆయనను పంజాగుట్ట పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఎస్ఐబీలో కీలక సమాచారాన్ని ధ్వంసం చేశారనే ఆరోపణలతో పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదుచేసిన విషయం తెలిసిందే. అంతర్గత విచారణలో ఆధారాలు లభించడంతో ఈ నెల 4వ తేదీనే అధికారులు ఆయనను సస్పెండ్ చేశారు. ఈ కేసులో మంగళవారం రాత్రి సిరిసిల్లలో అరెస్టు చేసిన పోలీసులు బుధవారం ఆయనను హైదరాబాద్‌కు తరలించారు. కోర్టులో ప్రవేశపెట్టి జడ్జి ఆదేశాలతో రిమాండ్‌కు తరలించారు.

వ్యాపారవేత్త మరో ఫిర్యాదు

ప్రణీత్‌రావుపై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో మరో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదయ్యింది. హైదరాబాద్‌కు చెందిన కణాల శ్రీధర్‌రావు అనే వ్యాపారవేత్త ఈ ఫిర్యాదు చేశారు. ఓ సంస్థ అధ్యక్షుడు సాంబశివరావుతో వ్యాపార లావాదేవీలు ఉండగా, పరస్పర అంగీకారంతో విడిపోయామని శ్రీధర్‌రావు తెలిపారు. కానీ, ప్రణీత్‌రావు తన పరపతితో తమ కుటుంబసభ్యుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి వేధింపులకు గురిచేశాడని, ఇతర వ్యాపారాల్లో తలదూర్చి బ్లాక్‌మెయిల్లకు పాల్పడ్డాడని శ్రీధర్‌రావు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుట్టలో 10 పెద్ద పీటలు

'భట్టి' వివాదం నేపథ్యంలో కొనుగోలు

యాదగిరిగుట్ట, మార్చి 13: డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు చిన్న పీటలు వేసి అవమానించిన ఘటనతో యాదగిరిగుట్ట దేవస్థాన అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఇలాంటి ఘటన మరోసారి పునరావృతం కాకుండా సమాంతరంగా ఉన్న 10 నూతన పీటలను కొనుగోలు చేశారు. ఇక నుంచి వీవీఐపీ, వీఐపీలు వచ్చే సమయంలో ప్రొటోకాల్ ప్రకారం గౌరవ మర్యాదలకు భంగం వాటిళ్లవద్దని, ప్రతి ఒక్కరికీ సమాంతరంగా ఉండే పీటలు వేసేలా చర్యలు తీసుకున్నారు.

16న జాతీయ లోక్ అదాలత్

హైదరాబాద్, మార్చి 13 (నమస్తే తెలంగాణ): ఎన్ఐ యాక్ట్ కేసులు, ఎక్సైజ్ కేసులు, కార్మిక వివాదాలు, మ్యాట్రిమోనిల్, సివిల్ కేసుల్లో రాజీ కోసం ఈ నెల 16న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ(టీఎస్ఎల్ ఎస్ ఏ) సభ్య కార్యదర్శి ఎస్ గోవర్ధన్ రెడ్డి తెలిపారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు హైకోర్టు, తాలూకా కోర్టుల్లోనూ ఈ లోక్ అదాలత్ ఫిజికల్‌గా, ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని వివరించారు.

28న 'బార్' ఎన్నికలు

హైదరాబాద్, మార్చి13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో బార్ అసోసియేషన్ల ఎన్నికలు ఈ నెల 28న శాంతియుతంగా జరిగేలా చూడాలని నిర్వహణ కమిటీలను తెలంగాణ బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ నరసింహారెడ్డి కోరారు. ఓటర్ల జాబితాను ఆయా అసోసియేషన్లకు పంపినట్టు వెల్లడించారు. ఈ నెల 15న ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానున్నదని, మార్గదర్శకాలను పాటించాలని సూచించారు.

రజాకర్ సిన్మా పిటిషన్‌పై విచారణ ముగింపు

హైదరాబాద్, మార్చి13 (నమస్తే తెలంగాణ): 'రజాకార్ 'చిత్రం విడుదల కాకుండా ఉత్తర్వులు ఇవ్వాలని నేరుగా కోర్టును ఆశ్రయించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ)లోనే అప్పీలేట్ అథారిటీ వద్ద తేల్చుకోవాలని అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ (ఏపీసీఆర్)కు సూచించింది. రజాకార్ చిత్రం ఈ నెల 15న రిలీజ్ కానున్నది. మత కలహాలను రెచ్చగొట్టేలా చిత్రం ఉన్నదని, విడుదలను ఆపాలని కోరుతూ ఢిల్లీకి చెందిన ఏపీసీఆర్ కార్యదర్శి మహ్మద్ వాసిక్ నదీమ్ ఖాన్ వేసిన పిటిషన్‌పై విచారణను ముగిస్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

వసూళ్లకు నలుగురు బలి

మొదటిపేజీ తరువాయి...

వెల్లడించారు. బుధవారం నార్సింగి ఏసీపీ కార్యాలయంలో మీడియాకు కేసు వివరాలను ఆయన వివరించారు. ఈ కేసులో మొత్తం తొమ్మిది మంది నిందితులని, ఇప్పటికే ముగ్గురు విలేకరులను అరెస్టు చేశామని, పరారీలో ఉన్న మిగతా వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నామని చెప్పారు. త్వరలోనే అందరినీ అరెస్టు చేస్తామని తెలిపారు. డీసీపీ వివరాల ప్రకారం..

అసలు ఏం జరిగిందంటే..

టంగుటూరు గ్రామానికి చెందిన నీరటి రవి జుల్కల్‌లోని అగ్రికల్చర్ ఆఫీస్‌లో ప్రైవేటు ఉద్యోగిగా పనిచేసేవాడు. రవి 2022లో ఏపీలోని గుంటూరుకు వెళ్లగా, తిరుపతిరావు అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. విజయనగరానికి చెందిన జీఎస్ఎన్ ఫౌండేషన్ మనీ సర్క్యులేషన్ స్కీమ్ గురించి వివరించి రవిని సభ్యుడిని చేర్పించాడు. జీఎస్ఎన్ ఫౌండేషన్‌లో తొలుత రూ.2 వేలు కడితే 45 రోజుల తర్వాత కట్టిన డబ్బులు మొత్తం తిరిగి ఇవ్వడంతోపాటు ఆ తర్వాత ప్రతి నెల వెయ్యి చొప్పున ఆరు నెలల వరకు ఇచ్చేవారు. అదే ఏడాది డిసెంబర్ నుంచి తన గ్రామంలోని చాలా మందితో జీఎస్ఎన్ ఫౌండేషన్‌లో రవి పెద్ద మొత్తంలో డబ్బులను కట్టించాడు. సేకరించిన మొత్తాన్ని తిరుపతిరావుకు పంపించేవాడు. తిరుపతిరావు నెలనెలా డబ్బులను రవికి పంపగా అతడు సభ్యులకు చెల్లించేవాడు. ఇలా బాగా సంపాదించడంతో ఎనిమిది నెలల క్రితం రవి గ్రామంలోని ఒకరి వద్ద ఎకరం భూమి కొనుగోలుచేసి అందులో తన ముగ్గురి పిల్లల పేరు మీద 'ఎస్ఎంయూ' ఫంక్షన్‌హాల్‌ను నిర్మిస్తున్నాడు.

మూడు నెలలుగా అందని డబ్బులు

గత మూడు నెలల నుంచి తిరుపతిరావు డబ్బులు చెల్లించకపోవడంతో జీఎస్ఎన్ ఫౌండేషన్‌లో సభ్యులుగా చేసిన గ్రామస్థులతోపాటు ఇతరులు డబ్బుల గురించి రవిని ఒత్తిడి చేయడం ప్రారంభించారు. ఈ విషయం బయటకు పొక్కడంతో శంకర్‌పల్లి మండలానికి చెందిన కొందరు విలేకరులు మంగలి శ్రీనివాస్ (ఏబీఎన్ న్యూస్‌చానల్ రిపోర్టర్), కురుమ శ్రీనివాస్ (ఈనాడు), వడ్డె మహేశ్ (నమస్తే తెలంగాణ), సిరిపురం శ్రీనివాస్‌రెడ్డి (వార్తా), సనికె ప్రవీణ్‌కుమార్ (సాక్షి) రవిని బెదిరించడం మొదలుపెట్టారు. ఈ విషయం తమ న్యూస్‌పేపర్లు, మీడియాలో రాకుండా ఉండేందుకు రూ.20 లక్షలు ఇవ్వాలని వీరు బ్లాక్‌మెయిల్ చేశారు. దీంతో రవి గతనెల 19న తన భార్య శ్రీలత పుస్తెలతాడు, నల్లపూసల దండ తాకట్టు పెట్టి రూ.2.5 లక్షలను అడ్వాన్సుగా ఐదుగురు విలేకరులకు చెల్లించాడు. విలేకరులతోపాటు జీఎస్ఎన్ సంస్థలో పెట్టుబడినందున ఆలూరి రాజు అలియాస్ నాగరాజు (హోంగార్డు-4550), ఇతడి భార్య మనీలా, రామకృష్ణ అనే వ్యక్తులు కూడా డబ్బుల గురించి రవిని ఎక్కువగా ఒత్తిడి చేశారు. 'నువ్వు ప్రజల వద్ద డబ్బులు కట్టించి తిరిగి వారికి ఇవ్వకుండా మోసం చేస్తున్నావు. ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్నావు' అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. రవి తన భార్య పేరున ఉన్న రావులపల్లిలోని రెండు ప్లాట్ల డాక్యుమెంట్లను తాకట్టు పెట్టి తెచ్చిన రూ.18 లక్షలను హోంగార్డు దంపతులతోపాటు రామకృష్ణకు చెల్లించాడు. మిగతా డబ్బుల కోసం విలేకరులు తీవ్రంగా ఒత్తిడి చేయగా..వారి బాధలు భరించలేక ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు. తాను చనిపోతే తన ముగ్గురు కుమారులు సాయికిరణ్, మోహిత్, ఉదయ్‌కిరణ్ అనాథలవుతారని భావించాడు. మార్చి 3న రవి తన ఇంట్లో ముగ్గురు పిల్లలకు ఉరివేసి చంపేశాడు. అనంతరం ఫంక్షన్ హాల్ వద్దకు వెళ్లి రేకుల షెడ్డులో ఉరివేసుకుని చనిపోయాడు. నలుగురి ప్రాణాలు కోల్పోవడానికి ప్రధాన కారకులైన ఐదుగురు విలేకరులలో ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. మిగతా వారిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఏపీలోని విజయనగరం కేంద్రంగా పనిచేస్తున్న జీఎస్ఎన్ సంస్థ లావాదేవీలపై విచారణ జరుపుతున్నారు. సమావేశంలో ఏసీపీ రమణాగౌడ్, సీఐ వీరబాబు, ఎస్సై కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న డీసీపీ చింతమనేని శ్రీనివాస్. చిత్రంలో ఏసీపీ రమణాగౌడ్, ఇన్‌స్పెక్టర్ వీరబాబు తదితరులు

నిందితులు

- ఏ1-తిరుపతిరావు
- ఏ2- మంగలి శ్రీనివాస్ (ఏబీఎన్ న్యూస్‌చానల్ రిపోర్టర్)
- ఏ3- కురుమ శ్రీనివాస్ (ఈనాడు)
- ఏ4- వడ్డె మహేశ్ (నమస్తే తెలంగాణ)
- ఏ5- సిరిపురం శ్రీనివాస్‌రెడ్డి (వార్తా)
- ఏ6- సనికె ప్రవీణ్‌కుమార్ (సాక్షి)
- ఏ7- ఆలూరి రాజు (హోంగార్డు-4550)
- ఏ8- హోంగార్డు భార్య మనీలా
- ఏ9- రామకృష్ణ (జీఎస్ఎన్ స్కీమ్ సభ్యుడు)

ఆటో నడుస్తలేదు.. ఆయువు ఆపేస్తున్న!

మొదటిపేజీ తరువాయి...

పోషించుకోలేక, చేసిన అప్పులు కట్టలేక మరో ఆటోడ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. అంతకుముందు తనతో ఏడడుగులు నడిచిన భార్యనూ చంపేశాడు. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. నగరంలోని ఖిల్లా కెనాల్ ప్రాంతానికి చెందిన స్వామి (45)కి భార్య దేవలక్ష్మి (40), కుమారుడు మల్లికార్జున్ ఉన్నారు. స్వామి ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రభుత్వం ప్రారంభించటం ఆటోవాలాలపై పెను ప్రభావం చూపింది. ఆ ఎఫెక్ట్ స్వామికి కూడా తగిలింది. మరోవైపు అప్పుల బాధలు చుట్టుముట్టడంతో డిప్రెషన్‌లోకి వెళ్లిపోయాడు. దీంతో బుధవారం ఉదయం తన భార్య గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం తాను కూడా ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. డిచ్‌పల్లి మండలం బీబీపూర్ తండాలోని మాడల్ కాలేజీలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న కుమారుడు మల్లికార్జున్ బుధవారం మధ్యాహ్నం ఇంటికి వచ్చి చూసేసరికి తల్లిదండ్రులు విగతజీవులుగా కనిపించారు. భోరుమని విలపించటంతో చుట్టుపక్కలవారు వచ్చి పోలీసులకు సమాచారమిచ్చారు.

ఆటో నడువకనే..

బలవన్మరణానికి ముందు ఎందుకు తాను ఈ ఘాతుకానికి పాల్పడుతున్నానో స్వామి తన సెల్‌ఫోన్‌లో వాయిస్ రికార్డ్ చేశాడు. రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తీసుకురావటంతో ఆటో నడవటం లేదని, దీంతో ఇబ్బందులతో మనస్తాపం చెంది ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు పేర్కొన్నాడు. 'ఆటోలు నడుస్తలేవన్న మనస్తాపంతోనే చచ్చిపోతున్న. రేవంత్‌రెడ్డి ఇచ్చిన మహిళలకు ఉచిత ప్రయాణంతోని ఆటో నడుస్తలేదు' అని తెలిపాడు. కష్టసుఖాల్లో తోడుంటానని నమ్మి వచ్చిన భార్యను ఒంటరిగా వదిలి వెళ్లలేక చంపానని వెల్లడించారు. తమ కొడుకును బాగా చూసుకోవాలని చెల్లిని కోరాడు. తన కుమారుడు ఎవరి దగ్గర ఉంటానంటే వారి వద్ద ఉంచుకొని పోషించాలని, అందుకు తన ప్లాట్ తీసుకోవాలని సూచించాడు. తమ అంత్యక్రియల కోసం చందాలు వేసుకోవద్దని, తన భార్య నగలు అమ్మి అంతిమ సంస్కారాలు చేయాలని విన్నవించాడు. స్వామి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాలను పోస్టుమార్టంకు తరలించారు.

పెద్దపల్లి జిల్లా జూలపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

సర్కారు దవాఖానకు జాతీయ గుర్తింపు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మూడింటికి ఎన్‌క్యూఏఎస్ సర్టిఫికెట్

జూలపల్లి, మార్చి 13: ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మూడు ప్రభుత్వ దవాఖానలకు జాతీయస్థాయి గుర్తింపు దక్కింది. నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్స్ (ఎన్‌క్యూఏఎస్) సర్టిఫికెట్ వరించింది. నిరుడు డిసెంబర్ 29, 30 తేదీల్లో నేషనల్ క్వాలిటీ టీమ్ సభ్యులు దవాఖానలను సందర్శించారు. ఈ సందర్భంగా రిజిస్టర్ల నిర్వహణ, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, వసతులను పరిశీలించి నివేదికలు రూపొందించారు. ఇందులో భాగంగా ఎన్‌క్యూఏఎస్ సంస్థ దవాఖానల పనితీరుపై ఫలితాలు విడుదల చేయగా.. కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారం హెల్త్ వెల్‌నెస్ సెంటర్ (94 శాతం), జగిత్యాల జిల్లా దొంతాపూర్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్ (93 శాతం), పెద్దపల్లి జిల్లా జూలపల్లి పీహెచ్‌సీ (82.3 శాతం) మార్కులతో సత్తాచాటాయి. ఈ సందర్భంగా మూడు దవాఖానలకు క్వాలిటీ సర్టిఫికెట్లు జారీ చేశారని జూలపల్లి మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి తెలిపారు.

మహిళా కౌలు రైతు ఆత్మహత్య

కుమ్రం భీం ఆసిఫాబాద్, మార్చి 13 (నమస్తే తెలంగాణ): కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం గూడెన్‌ఘాట్‌లో మహిళా కౌలు రైతు సందవేణి సుమలత (30) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నది. సుమలతను మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం మైలారం గ్రామానికి చెందిన రాజ్‌కుమార్‌కి ఇచ్చి 12 ఏండ్ల క్రితం వివాహం చేశారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏడాది క్రితం దంపతులిద్దరూ తమ పిల్లలతో కలిసి గూడెన్‌ఘాట్‌కు చేరుకొని వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు. పదెకరాల భూమిని కౌలుకు తీసుకొని పత్తి పంట వేశారు.ఇందుకు కోసం ప్రైవేట్‌వడ్డీ వ్యాపారుల దగ్గర రూ.3లక్షల అప్పు చేశారు. నష్టాలు రావడంతో, చేసిన అప్పులు తీర్చేదారిలేక దంపతులిద్దరూ బాధపడుతుండేవారు. ఈ క్రమంలో అప్పులు తీర్చలేక మనస్థాపంతో సుమలత ఈ నెల 12న ఇంట్లో పురుగుల మందు తాగింది. కుటుంబసభ్యులు దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందింది. తండ్రి మల్లయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ మహేందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

HDFC BANK
We understand your world

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు, సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయడమైనది ఏమనగా దిగువ పేర్కొన్న ఖాతాలకు సంబంధించి తనఖా పెట్టిన బంగారు ఆభరణాలు వేలం వెయ్యడానికి ప్రతిపాదించబడినది. ప్రత్యేకంగా ఋణగ్రహీతలకు తాము స్వయంగా సంతకం చేసిన ఋణ ఒప్పంద పత్రంలోని నియమ నిబంధనల ప్రకారం, తాము తీసుకున్న ఋణాలను చెల్లించకపోవడం, ఋణ బకాయిలు చెల్లించవలసిందిగా హెచ్.డి.ఎఫ్.సి. బ్యాంకు లిమిటెడ్ (బ్యాంకు) నోటీసులు జారీ చేసినప్పటికీ బకాయి చెల్లింపులో విఫలం చెందడంతో సదరు తాకట్టు పెట్టిన బంగారు నగలు వేలం వేయబడతాయి. దిగువ పేర్కొన్న ఖాతాల్లోని ఋణం మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలకు 7 రోజుల తుది గడువుతో నోటీసు(లు) జారీచేయబడింది. ఒకవేళ సదరు ఋణ మొత్తం చెల్లించడంలో విఫలమైన పక్షంలో తనఖా పెట్టిన మొత్తం బంగారాన్ని మరో నోటీసు జారీచేయకుండా వేలం వేసే హక్కు బ్యాంకు కలిగియుంది. బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ మొత్తం చెల్లించడంలో ఋణగ్రస్తులు నిర్లక్ష్యం వహించడంతో, ఋణ ఒప్పంద నియమాల ప్రకారం బ్యాంకుకున్న హక్కులను అమలు చేస్తూ, తాకట్టు పెట్టిన బంగారం మొత్తాన్ని వేలం వేయడం ద్వారా అమ్ముకాలు చేపట్టి రుణగ్రహీతలు బ్యాంకుకు చెల్లించవలసిన ఋణం మొత్తాన్ని రాబట్టుకోవాలని నిర్ణయించింది.

దిగువ తెలిపిన షెడ్యూల్ ప్రకారం దిగువ తెలిపిన శాఖల వద్ద వేలం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో దిగువ తెలిపిన తేదీన తనఖా పెట్టిన సెక్యూరిటీ వేలం నిర్వహించకపోయినా లేదా పూర్తి కాకపోయినా, ఏదేని తదుపరి తేదీన సదరు వేలం నిర్వహించుటకు లేదా కొనసాగించుటకు బ్యాంకు హక్కు కలిగి ఉంటుంది.

క్ర సం.	లోన్/రిఫరెన్స్ నం.	రుణగ్రహీత పేరు	రుణం తేది	ఋణం (రూ.)	వేలం జరుగు ప్రదేశం	వేలం జరుగు తేదీ & సమయం
1	73935707	మహ్మద్ అహ్మద్ ఉద్దీన్	16-01-23	84800	0021-లక్డీకాపూల్-హైదరాబాద్	21-03-2024 3.30 PM
2	73431391	యేరువ అర్చిత	28-02-22	45000	0042-సికింద్రాబాద్-హైదరాబాద్	21-03-2024 3.30 PM
3	73994205	గోపాల్‌రెడ్డి అవినాష్	14-02-23	250000	0045-చందానగర్-హైదరాబాద్	27-03-2024 3.30 PM
4	74041162	అశోక్ కుమార్ జ	07-03-23	432000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	22-03-2024 3.30 PM
5	73117716	బూసాని దివ్య	08-07-21	330000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	22-03-2024 3.30 PM
6	74096193	కొప్పుల సాయి కృష్ణ	03-04-23	67000	0081-హిమాయత్‌నగర్-హైదరాబాద్	22-03-2024 3.30 PM
7	73289269	వై శ్రీనివాసరావు	26-10-21	685000	0377-వెస్ట్‌మారేడ్ పల్లి-హైదరాబాద్	21-03-2024 3.30 PM
8	73430231	వై శ్రీనివాసరావు	25-02-22	400000	0377-వెస్ట్‌మారేడ్ పల్లి-హైదరాబాద్	21-03-2024 3.30 PM
9	73648945	వై శ్రీనివాసరావు	08-08-22	240000	0377-వెస్ట్‌మారేడ్ పల్లి-హైదరాబాద్	21-03-2024 3.30 PM
10	74235699	వేంకటేశ్వర్లు నాయిని	29-05-23	335000	0418-గడ్డిఅన్నారం-హైదరాబాద్	21-03-2024 3.30 PM
11	74168734	గన్ను కృష్ణవేణి	04-05-23	250000	0518-కరీంనగర్	21-03-2024 3.30 PM
12	74430558	నటరాజ్ గౌరీప్రసాద్ మజ్జి	04-08-23	168000	0518-కరీంనగర్	21-03-2024 3.30 PM
13	74559967	బడియాల చంటి	25-09-23	35000	0545-హైటెక్ సిటీ-హైదరాబాద్	21-03-2024 3.30 PM
14	74676835	బడియాల చంటి	13-11-23	30700	0545-హైటెక్ సిటీ-హైదరాబాద్	21-03-2024 3.30 PM
15	73416090	సాంబశివరావు మాలమంతి	14-02-22	510000	0642-S R నగర్-హైదరాబాద్	21-03-2024 3.30 PM
16	74266077	వెంకటేశ్వరరావు పాపోలు	07-06-23	80000	0811-రామచంద్రాపురం -హైదరాబాద్	21-03-2024 3.30 PM
17	73846893	గాండ్ల శ్రీనివాస్	03-12-22	67300	0982-నిజామాబాద్	21-03-2024 3.30 PM
18	73985865	బోయ అంజన్ కుమార్	09-02-23	62700	1014-మహబూబ్‌నగర్	21-03-2024 3.30 PM
19	74709571	యాటా రాజేందర్ రెడ్డి	28-11-23	517000	1021-మియాపూర్-హైదరాబాద్	22-03-2024 3.30 PM
20	73123137	కామదానం మోహన్ రావు	12-07-21	56500	1021-మియాపూర్-హైదరాబాద్	22-03-2024 3.30 PM
21	73753339	దేశపతి పవన్ కుమార్	12-10-22	142000	1022-మల్కాజ్‌గిరి-హైదరాబాద్	26-03-2024 3.30 PM
22	73641704	గడ్డం రాఘవేంద్ర రెడ్డి	04-08-22	1180000	1042-ఉప్పల్-హైదరాబాద్	22-03-2024 3.30 PM
23	74008049	మోతుకుల శేఖర్	20-02-23	325000	1042-ఉప్పల్-హైదరాబాద్	22-03-2024 3.30 PM
24	73858805	చపల రవి	08-12-22	62000	1042-ఉప్పల్-హైదరాబాద్	22-03-2024 3.30 PM
25	74147295	మోయిన్ షరీఫ్	27-04-23	54800	1625-సంతోష్ నగర్-హైదరాబాద్	21-03-2024 3.30 PM
26	72385519	నారాయణ అల్లెం	20-01-20	524351	1628-విద్యానగర్-హైదరాబాద్	27-03-2024 3.30 PM
27	73481448	టి నవీన్ కుమార్	12-04-22	50200	1629-షేక్‌పేట్-హైదరాబాద్	22-03-2024 3.30 PM
28	73566096	పెంటమ్ భాస్కర్	13-06-22	68000	1639-వివేకానంద నగర్-హైదరాబాద్	21-03-2024 3.30 PM
29	73673520	పృథ్వి రాజ్ మిట్టపల్లి	24-08-22	50000	1642-కోదాడ	21-03-2024 3.30 PM
30	73684260	ఉబ్బు నంద యాదవ్	30-08-22	70000	1990-హయత్‌నగర్-హైదరాబాద్	26-03-2024 3.30 PM
31	73714972	డి వంశీ కృష్ణ	17-09-22	120000	2019-కొండాపూర్-హైదరాబాద్	22-03-2024 3.30 PM
32	73555907	తూజలపురం భరత్	04-06-22	68000	2019-కొండాపూర్-హైదరాబాద్	22-03-2024 3.30 PM
33	73329658	పత్రి అజయ్ కుమార్	30-11-21	150000	2023-కుషాయిగూడ-హైదరాబాద్	26-03-2024 3.30 PM
34	74039057	రమేష్ గజే	06-03-23	73700	2237-జమ్మికుంట	21-03-2024 3.30 PM
35	73743724	షేక్ సద్దాం	06-10-22	94000	2276-భైంసా	22-03-2024 3.30 PM
36	73654874	మల్లెబోయినపల్లి శ్రీనివాసులు	11-08-22	98000	2302-జడ